శతమానికావిలేహ్యము. &
లోహభ్రకసింధూరము
సమస్తసుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును. ఆంధ్రదేశమంతట మా బ్రాంచీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరావైద్యశాల, తాళ్లచెరువు, తూర్పుగోదావరి.

Reg. No. 1118.
విడిపత్రిక అణాన్నర.
ఆంధ్రపత్రిక
Founder : K, NAGESWARA RAO
VOL 30. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY, 19-1-1944 No. 244

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్నాబజార్, పి. టి. మద్రాసు.

సర్ ఎ. ఆర్. ముదలియార్ హోంమెంబర్‌గ నియమింపబడెదరా?

(స్వకీయవిలేఖిని)

మదరాసు, జనవరి 18:—

సర్ లెక్సాండర్ మాక్స్‌వెల్ స్థానే హోంమెంబర్‌గా సర్ ఆర్కాట్ రామస్వామి ముదలియార్‌గారు నియమింపబడవచ్చునని అంటున్నారు. మాక్స్‌వెల్ స్థానే రాగల వారి పేర్లు ఇదివరకు చాలా వినవచ్చినవి. ప్రస్తుతం సర్ రామస్వామిగారికేరు ఆ సందర్భంలో వినవస్తున్నవి.

వైస్రాయి కార్యవర్గాన్ని భారతీయం చేయడంలో ఇదొక సోపానమని ప్రభుత్వం భావిస్తున్నట్లున్నది.

సర్ రామస్వామిగారు హోంమెంబరు అయితే, సస్లయి శాఖాసభ్యులుగా వారి స్థానే సర్ కొయాజీ జహంగీర్‌గారిని నియమించవచ్చునని అంటున్నారు.

సర్ రామస్వామిగారికి హోంమెంబర్ పదవి నీయడం ప్రతిష్టంభనను పదలించడంకోసం వేవెల్ ప్రభువుకు ఉపయోగకరం కావచ్చునని ఒకమాట వినవచ్చింది.

వైస్రాయి కార్యవర్గంలో కొత్తగా జరిగే ఏర్పాటుల మూలాన, అందులోని ఇప్పటి హిందూ - ముస్లిం ప్రాతినిధ్యపు స్థితికి భంగం కలగదు. రాష్ట్రాలవారీగా తీసుకున్నా, బొంబాయినుంచి కొత్తసభ్యుని నియమించి ఆటంకం వుండజాలనికి వీలులేదు. ప్రస్తుతం కార్యవర్గంలో బెంగాల్, పంజాబ్, మద్రాసులనుండి ఇద్దరేసి సభ్యులు వచ్చివున్నారు. బొంబాయి, మధ్యరాష్ట్రాలు, సంయుక్తరాష్ట్రాలు, బీహార్ రాష్ట్రాలనుంచి ఒక్కొక్కరే వున్నారు.

కార్యవర్గంలో ఈ మార్పులను గురించి కేంద్ర శాసనసభలో ఫిబ్రవరి 17వ తేదీన తన ప్రసంగంలో వైస్రాయి వేవెల్ తెలియజేస్తానని విషయజ్ఞుల భావన.

చిన్న సంస్థానాల సమ్మేళనం

న్యూఢిల్లీ, జనవరి 18:—

చిన్నచిన్న సంస్థానాలను కలిపేసే పద్ధతి చట్టవిరుద్ధమని తీర్పుచేసేటందుకు అత్యున్నత న్యాయస్థానానికి అవకాశం కల్పించిన శాసనభాగాన్ని రద్దుచేయగల ఉత్తరువును పార్లమెంట్ ఆర్డరు ఇన్ కౌన్సిలుద్వారా చేస్తారని తెలుస్తున్నది.

సంస్థానముల కలగలుపు విధానమును చర్చించడానికి తిరిగి మార్చిమాసంలో నరేంద్రమండలిస్థాయిసంఘం సమావేశ మవుతుందని తెలుస్తున్నది.

విమానయానం వృద్ధి ఇతరత్రా యుద్ధానంతర పునర్నిర్మాణంకోసం గోవిందదాసుగారు చేసిన సూచనలను సైతం స్థాయిసంఘం సమాలోచన చేస్తుందని వినికిడి.

నరేంద్రుల సంప్రదించక దేశంలో విమానయానం వృద్ధి సున్నంగా జానికి సంబంధించిన రహదారిమార్గాలను యెవరికైనా నుత్తకివ్వడం యిత్యాది వ్యవహారములను ప్రభుత్వతాసాగింపర్రాదని స్థాయిసంఘం అభిప్రాయమని తెలియజేస్తుంది.

విమాన నౌకాయానములపై రైల్, రహదారి మార్గములన్నింటిలో బండ్లనడకపై సమస్తం ఒకే పెట్రనదార్లు అభ్యర్థనా కేంద్రం నుండి అజమాయిషీ జరగవలెనని స్థాయి సంఘం అభిప్రాయంగా తెలుస్తున్నది.

యుద్ధానంతర పునర్నిర్మాణం

ఢిల్లీలో సమాలోచనలు

న్యూఢిల్లీ, జనవరి 18:—

యుద్ధానంతరం కేంద్రప్రభుత్వం శ్రద్ధవహించి ముందంజవేసి రాష్ట్రములతో, సంస్థానములతో కలిసి పునర్నిర్మాణ కార్యక్రమానికి పూనుకోవలెనని యిక్కడ జరిగిన యుద్ధానంతర పునర్నిర్మాణ విచారణ సభలో అందరు అభిప్రాయపడినారు.

దీనిని జనరల్ పాలిసీ కమిటీసభ అని పేర్కొంటారు. ప్రపంచపు కరెన్సీ విధానవిషయంలో ఒక ఏర్పాటు జరుగుటగానే తదనుగుణంగా ఇండియాకు సంబంధించిన యే ఏర్పాటును చేసుకోడానికి నిపుణుల కమిటీ ఒకటి పూనుకొనవచ్చునని సభలో అనుకున్నారు.

యుద్ధానంతరం సైనికులకు వృత్తులను కల్పించడం, విద్యాబోధన, నీతిపాఠాలుదల వసతులను పెంపుచేయడం, రహదారుల (రోడ్లు) నిర్మాణం, విద్యుచ్ఛక్తి నిలయములను వృద్ధిపఱచడం వీటన్నింటికీ ప్లానులు ఈ పరకే తయారైనవనీ, కేంద్రం సూచనల ననుసరించి రాష్ట్రములు ప్రణాళికలను సిద్ధపఱచిన పనీ ప్రభుత్వపక్షమున సభలో నివేదింపదగినదనీ.

ఒక్కొక విషయమును గురించి విచారించుకోడానికి ఏకపాలసీ కమిటీ ఏర్పడి వున్నది. వీటి కన్నిటికీ సలహా ఇవ్వడానికి జనరల్ పాలసీ కమిటీ నిగూఢకమైనది.

చర్చింపబడిన అంశాలు

సభలో ఈ క్రింది విషయములను విపరంగా చర్చించబడెను: ప్రజల జీవన పరిమాణాన్ని అధికం చేయడం, విద్య పెంపు, వైద్యసవతి, ఉద్యోగములను వృత్తులను సర్వులకు కల్పించడం, పబ్లిక్ పర్క్ చేయించడం, మహిళల స్థితిని అభివృద్ధి చేయడం, పెద్ద పెద్ద పనులు చేయించడానికి పెట్టుబడి పెట్టించే పద్ధతులు అన్వేషించడం.

ఆర్థికవిషయములకు సంబంధించిన సమస్యల నన్నిటినీ సభలో విశదంగా చర్చించారు. సర్ థియోడోర్ గ్రెగారీ, జమ్నాదాస్ మెహతా, సర్ సి. పి. రామస్వామయ్యరు తదితరులు అమెరికా, బ్రిటను, కెనడా దేశస్థులు సిద్ధపరచిన ప్రణాళికపత్రములను సభలో పరిశీలించారు.

జనరల్ పాలిసీకమిటీ భవిష్యత్తులో పనిచేయవలసిన పద్ధతులను గురించి సభ్యులనేకులు చేసిన చాల సూచనలను అంగీకరించినట్లుగా సభాధ్యక్షుడు సర్ జె. పి. శ్రీవాస్తవ తెలియజేశాడు.

లండనుకు చర్చిలు పునరాగమనం

కామన్సులో యుద్ధ సమీక్ష గావించెదరు

వెస్టుమినిస్టరు, జనవరి 18:

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు ఇంగ్లాండుకు తిరిగివచ్చారు. ఈ దినం ఉదయమున వారు లండను చేరారు. ఒక గంటసేపు తరువాత కామన్సు సభలో వారికి ఉత్సాహపూరితమగు స్వాగతమొసగబడెను. చర్చిలుగారు వారిపత్నితో కూతురుతో కలిసి ప్రత్యేక రైలులో ఉదయం 10 గంటలకు లండనుకు అరుదెంచారు. స్వాలేనైద్యుడు వారితోనుండెను.

కామన్సుసభ్యుల విస్మయం

చర్చిలు ప్రధాని జబ్బునయమైనతరువాత కామన్సు సభకు యీదినం హాజరైరి. వారి ఆగమనవార్త సభ్యులకు ఆశ్చర్యం కలిగించెను. పశ్చిమమండి యూరోపు దండయాత్రయొక్క తుది సన్నాహాలను తనిఖీచేయుటకు పశ్చిమాన చర్చిలుగారు ఇంగ్లాండుచేరుకొన్నారు. ఈసన్నాహాల యేర్పాట్లను మిత్రనాయకులతో ఆలోచించుటకే వారు గత నవంబరులో బ్రిటను నుండి వెళ్లారు.

యుద్ధ సమీక్ష ప్రకటన

యుద్ధ పరిస్థితిగూర్చి సమీక్షను కామన్సు సభలో చర్చిలుగారు త్వరలో గావింపదలచినట్లు చెప్పిరి. కాని అందుకు కొంత వ్యవధి తేనకు కారణము లుండునని.

రాజుతో విందారగింపు

చర్చిలుప్రధాని యీ దినం బకింగుహాము పాలెసులో రాజుగారితో విందారగించిరి. చర్చిలుప్రధాని రాజుగారితో యిటీవల యుద్ధపరిణామమునుగూర్చి చర్చించిరి.

కార్తేజీలో జబ్బుపడిరి

చర్చిలుగారు ట్యూనిస్‌పద్దగల కార్తేజీయందు నిమోనియాతో జబ్బుపడిరి. ఇటాలియను రంగానికి జెళ్లేపూర్వం డిశంబరు 11వ తేదీని ఇసెన్‌హోరు సేనానితో ఒకటి రెండు రోజులు ఉండనుద్దేశించి కైరోనుండి వచ్చిరి. కాని డిశంబరు 27వ తేదీనాటికే ఆరోదు ప్రయాణం చేయగలస్థితికి వచ్చెను. బ్రిటనుకు రాకముందు వారు ఫ్రెంచిసేనలను తనిఖీచేసి డిగాలీ సేనానితో సంప్రదించిరి.

బెంగాలు కొత్తగవర్నరు

కరాచికిరాక

కరాచి, జనవరి 18:—

బెంగాలు గవర్నరుగా నియమింపబడియున్న ఆర్. జి. కేసీ గారివాళ్ళ సాయంత్రం యిక్కడకు అరుదెంచిరి. వారిసతి, కుమారుడు కుమార్తెకూడా వారితో వచ్చిరి.

సింగపుర్లా సేనాని మేజరు జనరలు ఎన్. డి. మిండ్‌గారు సింగపుర గవర్నరు తరఫున, వారి సైనికకార్యదర్శి వారికి స్వాగతమొసగిరి. కేసీగారు వారిబృందము మేజరు మిండ్‌గారి యింటికి జెళ్ళారు. కలకత్తాకు వెళ్లేదనకు అక్కడ బసచేస్తారు.

ప్రయాణం కులాసాగా జరిగిందనీ త్వరలో తాను చేయవలసిన పని విషయమై తనకు ఆదేశాలు యున్నదనీ కేసీగారు అసోసియేటెడు ప్రతినిధితో సంప్రదింపులలో నుడివిరి. కేసీగారి పిల్లలు జైనికశిక్షణాదళ సభ్యులు సందర్శించిరి.

డర్బనులో రౌండుటేబిలు సభ

డర్బన్, జనవరి 17:—

ఆసియాదేశస్థుల వ్యాపకంవల్ల నేటాలులో పొడమిన సమస్యల పరిష్కారమార్గమును ఆలోచించుటకు నేటాలు మునిసిపలు కార్యవర్గసభ్యులు నేటాలు ఇండియన్ కాంగ్రెసు ప్రతినిధులు ఒక రౌండుటేబిలులో సమావేశముగా యీ దినం సర్వులలో కూడిరి.

లండన్, జనవరి 18:—

జపాను పెద్ద నగరాల బాంబుపని చురుకుగా సాగుచున్నదని జపాను రేడియో యీ దినం చెప్పెను. టోకియోను పరిసర ప్రదేశాలను ఖాళీచేసే విషయమై కూడా మంత్రివర్గము ఆలోచిస్తున్నదని ప్రచారకుడు చెప్పెను.

రష్యా-పోలెండుతగాదా

మధ్యవర్తిత్వమునకు రష్యా సుముఖత్వము

న్యూయార్కు, జనవరి 18:—

రష్యా—పోలెండు తగాదా వ్యవహారములో అమెరికా ప్రభుత్వం మధ్యవర్తిత్వము వహించుటకు సిద్ధముగా నున్నదని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు కార్డెలుహుల్లుగారు రష్యాప్రభుత్వానికి తెలియజేసిరి. రష్యాకు పోలెండుకు మధ్య మరొక మాసిపోని పోట్టి మధ్యవర్తిత్వం వహించుటకు రష్యా అంగీకరించవచ్చునని తెలియుచున్నది. కాబట్టి అమెరికావారి మధ్యవర్తిత్వ పద్ధతికి రష్యా అంగీకరించుననే ధైర్యంగా ఉంది.

ప్రత్యేక సంధికై బ్రిటను ప్రయత్నించెనా?

'ప్రవాద' అపవాదు: బ్రిటను ఖండన

వాషింగటను, జనవరి 18:—

ఇద్దరు బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులు జర్మను విదేశాంగమంత్రియగు రిబ్బెనుట్రాపుతో కలిసి ప్రత్యేక సంధిమతములను గూర్చి చర్చించిరని రష్యాలోని ప్రభుత్వ పత్రిక యగు "ప్రవాద" ఒకవార్త ప్రకటించెను. ఆపత్రిక ప్రకటించిన యీవార్త నాకు విస్మయకరముగా నున్నదని అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టుగారు పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు నేడు మంగళవారము తెలియజేసిరి. ఆ విషయమై నాకు కించిత్తుకూడా ఆధారకీ పొడగట్టుటలేదనియు, ఈ రీతిగా వార్తను ప్రకటించడం యీ కథంతా ఏమిటో నాకు బోధపడుటలేదనియు చెప్పిరి. రష్యా-పోలెండు తగాదా వ్యవహారము నుగూర్చి నే నిప్పుడేనియు చెప్పదలచుకోలేదన్నారు.

మాస్కో రేడియో ప్రకటన

మాస్కో, జనవరి 18:—

నేడు మంగళవారం రాత్రి మాస్కో రేడియో యీ క్రందివిధంగా ప్రకటించెను: బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులిద్దరు హెర్మాన్ రిబ్బెనుట్రాపుతో సంధిమతములను గూర్చి మాట్లాడిరని లండనునుంచి వార్త తెలియవచ్చినట్లుగా ప్రవాదపత్రికలో ప్రకటించిన దంతయు అబద్ధమని గతరాత్రి బ్రిటిషు విదేశాంగ కార్యాలయమువారు ప్రకటించిరి.

లండను, జనవరి 19:—

మాస్కోలో బ్రిటిషురాయబారిగానున్న జాన్ బాల్డ్రుగారు రష్యాప్రభుత్వాధికారులను కలసికొని, ప్రవాద పత్రికావార్త అసత్యమని బ్రిటిషు గవర్నమెంటు ఖండించుచున్నదని తెలియజేసెను. జర్మను విదేశాంగమంత్రియైన రిబ్బెనుట్రాపుతో ప్రత్యేక సంధిమతములనుగూర్చి ఇద్దరు బ్రిటిషు ప్రతినిధులెప్పుడును సహవ్యముగా సంభాషించియుండ లేదని బ్రిటిషు గవర్నమెంటు ప్రకటించుచున్నట్లుగా రష్యా అధికారులకు నివేదించెను. రష్యాప్రభుత్వ విదేశాంగ కార్యాలయములోని ప్రధాన కార్యదర్శియగు డెకనోజోవుగారితో నిన్న చాలా పొద్దుబోయేవరకూ బాల్డ్రుగారు మాట్లాడిరి. లండనులోని బ్రిటిషు విదేశాంగ కార్యాలయమువారి ఖండన ప్రకటింపబడుటకు పూర్వమే బాల్డ్రుగారు డెకనోజోవుగారితో సంభాషించిరి. ప్రవాద పత్రికలోని వార్త పూర్తి అబద్ధమని చెప్పిరి.

స్పెయినుకు రిబ్బెనుట్రాపు రాలేదు

స్పెయినుదేశ ముఖ్యపట్టణమైన మాడ్రిడునగరమునుండి యీ క్రిందివిధంగా అమెరికాకు వార్తలు వచ్చెనట.

జర్మను విదేశాంగమంత్రియైన రిబ్బెనుట్రాపు స్పెయినుకు విచ్చేసినమాట అసత్యమని స్పెయినులోని ప్రభుత్వపక్షమువారు ఖండించుచున్నారు. ప్రత్యేక సంధిమతములనుగూర్చిన సంభాషణలు జరిగినట్లుగా ప్రవాదపత్రిక ప్రకటించినవార్త కేవలం హాస్యాస్పదముగా నున్నదని స్పెయిను అధికారులు చెప్పుచున్నారు.

అమెరికను రైల్వేలు

వాషింగ్టన్, జనవరి 18:—

ప్రభుత్వం యిటీవల వశపరుచుకొన్న రైల్వేలను వాటి స్వంతదారులకు యీదినం అర్ధరాత్రివేళ తిరిగి యిచ్చివేయుటకు యుద్ధకార్యదర్శి స్టిమ్సన్‌గారు ఉత్తరవు చేసిరి.

భారతసమస్య : బ్రిటిషుమంత్రుల వైఖరి

అధికారం వదలుకొనే ఉద్దేశం వారికిలేదు

ప్రతిష్టంభన అంతమొందకూడదని బ్రిటను ఉద్దేశమైనట్లు కేల్కారుగారి ఆరోపణ

మిరాజ్, జనవరి 16:—

యుద్ధం ముగియువరకు, అటుపిమ్మట మరికొంతకాలం వరకూ భారతసమస్యను బయటకు తియ్యకపోవాలని బ్రిటిషు మంత్రివర్గంలో కొందరు ప్రధానసభ్యులు గట్టిగ సంకల్పించుకోనటంవల్లనే ప్రస్తుత ప్రతిష్టంభన సాగుతోంది అని మహారాష్ట్ర నాయకుడైన ఎన్. సి. కేల్కారుగారు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు.

కేల్కార్‌గారింకా ఇల్లా చెప్పారు:— ఒకవిధంగా వుద్యమాన్ని ఆయన మీద తోసుకువచ్చినవారిని కలియటానికి సంప్రదించటానికి వీలులేనందువల్ల మహాత్మాగాంధీ చాలా విపరీతస్థితిలో నున్నాడు. ఇది నాకు సంబంధించినది అని కాని కాదని గాని చెప్పలేడు. ఆయన హర్షించని విషయాలెన్నో జరిగియుండటం వల్ల ఇది నా వుద్యమం అని చెప్పలేడు. ఆత్మగౌరవానికి ప్రతిష్ఠకు భంగ మనటంవల్ల ఇది నాది కాదనలేడు. తుదకు ఎవరికి మేము పరిపాలనను వప్పజెప్పగలమనే మీమతో బ్రిటిషుప్రభుత్వం ప్రతిష్టంభనపరిష్కారానికి తన అవకాశాలు గాని, సౌకర్యాలు గాని కలిగించటం లేదు.

ప్రతిష్టంభనవల్ల జిన్నాకు పోయిందేమీ లేదు. ముస్లింలు అధికసంఖ్యాకులుగా గల రాష్ట్రాలన్నిటిలోగూడా అతని అనుయాయులే పరిపాలనను సాగిస్తున్నారు. కాంగ్రెసువారు మంత్రిపదవులను అవిచేకంగా వదలుకొని ఆత్మహత్య చేసుకొని పరిపాలనను గవర్నర్ల సలహాదార్లచేతుల్లో వదలిపోయారు. భారతప్రభుత్వం కోరిందే అవిప్లవమనే గుర్యశస్సు నార్జించి ఆచరణయుతమైన పరిష్కారా లేమీ లేని వుద్యమానికి గాంధీజీ ఆశీస్సు లివ్వటమే ప్రభుత్వానికి కావలసింది.

భారతరాజ్యాంగరథాన్ని కదపటానికి కలసి ప్రయత్నం ఏమన్నా చెయ్యాలంటే భారతదేశం యుద్ధానంతరంవరకూ పూరుకొని వుండవలసిందే గాని గత్యంతరంలేదు.

భారత అవిష్టంభన అంతమొంద వలెనని చైనానాయకుని అభిప్రాయం

లండను, జనవరి 18:—

వీలైనంత శీఘ్రంగా భారతదేశానికి నిజమైన రాజకీయాధికారం అప్పగించడానికి బ్రిటన్ పూనుకోవలసిందని చియాంగ్-కై-షేక్ ఇండియా జెళ్ళినప్పుడు నెల్లడించిన అభిప్రాయమునే నేటికి ఆయన కలిగివున్నానని, డాక్టర్ వాంగ్ (చైనా సభ్యుడు సంస్థీయుడు) నేడు పత్రికా ప్రతినిధుల సమక్షంలో ప్రకటించాడు. సభకు అధ్యక్షత వహించిన బ్రిటిషు ప్రచారకశాఖా కార్యదర్శి భర్టిల్ ఇట్టి అభిప్రాయ ప్రకటనకు అభ్యంతరం చెప్పినాడు. అతిథులుగా వచ్చిన నారు ఆవిధంగా మాట్లాడరాదని ఆయన ప్రకటించాడు. డాక్టర్ వాంగ్ ఆ యాత్రేపణను లెక్కచేయక ఇలా ప్రకటించాడు:

"భారత ప్రతిష్టంభనను బ్రిటన్ అంతమొందించవలెనని చైనాప్రజల కోరిక."

బ్రిటనులో నిర్బంధ యుద్ధసేవ

తన విధికాదని ఒక భారతీయుని వాదం

లండను, జనవరి 18:—

సైన్యంలో చేరమంటే చేరక నిరాకరించిన జెల్లినందుకని నేడు సురేశ వైద్య అనే ఆయనమీద లండన్ పోలీసు కోర్టులో కేసు పెట్టారు.

"నీవు బ్రిటిషు పౌరుడవై వుండగా, సైన్యంలో చేరవలసిందని వచ్చిన నోటీసును అధికార్లకు తిరిగి యెందుకు పంపించావు" అని మేజస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు సురేశ వైద్యగారు ఇలా సమాధానమిచ్చారు:

"బ్రిటిషుపౌరుడను కావలెనని నేను కోరుకోలేదు. పదేండ్లుగా ఇక్కడే వుంటున్నాను."

మేజస్ట్రేట్: "ఇక్కడకు మీరువచ్చిన కారణం? ఈ దేశంలో బ్రతుకుదురువుకోసం వచ్చినవారేనా మీరు?"

సురేశవైద్య: "ఒక విధంగా అంతేగాని నా సంపాదనలో చాలాభాగం అమెరికానుంచి వస్తుంది."

మేజస్ట్రేటు: "దీవులలో గల వసతులన్నిటినీ మీరు అనుభవిస్తున్నారు. అయినప్పటికీ ఈ దీవులపట్ల మీ అభిప్రాయము లెట్టివో తెలియజేసినారు. నా అభిప్రాయంలో అధికారం గలవారు సముచితంగా మీకు నోటీసు పంపినారు. మీరు నా దృష్టిలో మిలిటరీసేవను నిరాకరించినవారిలో లెక్కకనక మిమ్ములను మిలిటరీవశం వశం చేసేస్తున్నాను."

అమెరికాలోని 'టైమ్' పత్రిక లండను సంపాదకీయ కర్గంలో సురేశ వైద్యగా కొకరు.

తాను భారతీయుడు గనక, బ్రిటిషు ప్రభుత్వపు యుద్ధసేవలో చేరుట తన విధికాదని తాను నమ్ముచున్నట్లు చెప్పి తనకు అధికార్లిచ్చిన నోటీసును సురేశ వైద్యగారు లేబర్ మంత్రికి తిరిగి పంపించివేశారు.

సురేశవైద్య గోడవ

జాతీయసేవకు భారతీయులను స్వతంత్ర భారత ప్రభుత్వమే నిర్బంధించగలిగినదని బారిస్టర్ శంకర్ మిత్రగారు నేడు ప్రకటించారు. ఈయన బారిస్టర్ పట్టం పొందిన ఇండియాకు వెళ్ళుతున్నాడు. సురేశ వైద్యగారి కేసు విషయం ప్రస్తావించి మైత్రిగా శంకర మిత్రగారు ప్రకటించారు.

(ఒక ప్రత్యేకవిలేఖిని)

భారత క్షామం

లోకోద్ధరణ సంఘ సహాయం:

కాంగ్రెసులో చర్చకు తీర్మానం

వాషింగటను, జనవరి 18:—

భారతదేశంలో హెచ్చుపీడిత ప్రాంతాలకు లోకోద్ధరణసంఘ సహాయం చెయ్యాలనే ప్రతిపాదనను గూర్చి రేపు కాంగ్రెసు చర్చిస్తుంది. ఆసియాఖండపు పోషకుగూడా అమెరికా లోకోద్ధరణ వ్యవహారంలో యథోచితంగా తోడ్పడాలని సౌత్ డకోటా నియోజక వర్గనుంచి వచ్చిన రిపబ్లికన్ సభ్యుడు కారలుపాంట్ ఒక సవరణకుకోటీను నిచ్చాడు. డబ్బు ఇతరసౌకర్యాలు వీలైనంతవరకు సహాయం చెయ్యాలెనని సవరణ తాత్పర్యం.

తీర్మానాన్నిగూర్చి అమెరికాలోని ఇండియాలీగు అధ్యక్షుడు జె. జె. సింగ్‌గారు వ్యాఖ్యానిస్తూ యిల్లా చెప్పాడు. నేనీ సందర్భంలో చూచిన వారంతా చాలా సానుభూతిని కనపరిచారు. అయితే ఒకటిమాత్రంస్పష్టం. సవరణలు వీగిపోతే-శాసనసంబంధమైన ఆచరణకు సంబంధించిన ఆటంకాలేమైనా అడ్డురావటంవల్ల సంభవించవచ్చుగాని-సానుభూతికొరకై మక్కువకుకాదు. అమెరికా సంయుక్తరాష్ట్రాల శాసనసభలవారికి సానుభూతి లేకపోలేదు.

జెయిలు విడుదల

మదరాసు, జనవరి 19:—

మదరాసు ప్రభుత్వంవారు జనవరి 6 నుండి యిప్పటివరకు 19 మంది డిటెన్యూలను ఎట్టిషరతులులేక విడుదలచేసిరి:—కమలాదేవి ఛట్టోపాధ్యాయ, సి. పుల్లారెడ్డి, ఎం. పొన్నుస్వామి, ఎం. జె. వేదాంతం, ఒ. లక్ష్మీపతిరెడ్డి, పి. వృద్ధగిరి అయ్యరు, ముల్లుసుబ్బరెడ్డి, పి. ఎ. ముద్దుకృష్ణన్, బి. జగన్నాథం, అబ్దుల్ మజీదు, కె. ఆర్. సుబ్బరాయను ఉరఫ్ చల్లప్ప, జగనుశింగు, సుబ్రహ్మణ్యయ్యరు, ఎం. గోపాలరావు, పి. జి. హనీమీదు, డి. హెచ్. జంగోబరావు, కె. ఈశ్వరు, ప్రభాకరునేటు, నారాయణ సినాయిగార్లు.

"లాభంలేదు! నాశక్తి ఉడిగింది!"



నేను పూర్తిగా అలిసిపోయినాను. సరిగాఆడలేను. సరిగాలంగా పిఆటకూడా పాడవుతుంది అని తనస్నేహితునికి చెప్పగలవాడు నిజాయితీ మనిషి. అటువంటి దైర్యం మీకున్నదా? మీ శక్తి యాదస్తూ ఉడిగిపోయిందని మీ ఆఫీసు యజమానితో అసలు చెప్పగలరా?

రేపటికిల్లా మరోమనిషికండి!

అలంబిక్‌వారి నెర్వితోన్ చిమ్ము ఇటువంటి దుర్గతినుండి తప్పక రక్షించగలదు. ఇంతకంటెకూడా ముఖ్యమైనదేమంటే, నిస్సత్తువ ఎర్పడి మీ ఆరోగ్యం భగ్నంఅయే చిహ్నాలు కనిపించినస్థితిలో అది మీకు నూతనారోగ్యమూ, శక్తీ చేకూర్చగలదు. అది నరాలను సరిచెయ్యటంలో పెట్టింపిచేసి గనుక "నరాల మీద జీవించటం" అనే స్థితిని సరిచెయ్యగలదు. రుగ్మత ఏర్పడేవరకూ ఆగకుండేయక మీ ఆరోగ్యంలో లోపం కలిగినట్టు తోచినయెడల వెంటనే నెర్వితోన్ పుచ్చుకోటం ప్రారంభించి దానితోపాటు అధికంగా చిత్రాలకూడా తీసుకోండి.

నెర్వితోన్
నిస్సత్తువను హరించి బలంచేకూర్చును
అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్, బరోడా
AL 214



ఏ గంటలో చైనాసరే! 10 నిముషములలో
సారిడాన్
అన్ని నొప్పులను నివారించును

నిప్పు వెట్టెలు

ప్రత్యేకమైన పేరు గుర్తుగల్గిన రెండు అణాల పొట్టణాలు ప్రాధి తెలియకోరుము.

THE KARNATAK UNITED AGENCIES,
Closepet. (Mysore State).

ప్రేమ లేఖలు

(కొటేషన్ బాణములు)

ఇందులో గమ్మత్తులు నిండినవి 24 ప్రేమ లేఖలు కలవు. చక్కగా చదువరిగినవి. ధరము రు 3/-లు. ఒకవేళవరుసు తప్పినచో పోస్టుతో రు 2/- లు. 4(2-69)

KARTAR SINGH ATISH,
2, Lal Chawk, Lahore.

ఆయిల్ ఎక్సుపెల్లర్లు కావలెను

రెండు సెకండ్‌హ్యాండ్ ఆయిల్ యస్సుపెల్లర్లు, స్టీల్ ప్రెస్, బాయిలర్ లోగాని కొనుటకు లేకుండ గాని కావలెను. పూర్తి వివరములు తక్కువ ధర తెలియజేయుచు యిన్నీషులో వ్రాయుడు. బాక్సు నెం. 75 కు C/O ఆంధ్రపత్రిక, మద్రాసు.

నోటీసు

అనంతపురం జిల్లా అనంతపురం

తాలూకా పదమటి యోలేగ్రామంలో నుండు గొంగటి నారప్పకరంగా తెలియపర్చుచేమనగా అతని వినతంద్రి గొంగటి పెద్దన్న క్రానుపోరై నుమునలి అయి ఖుద్ధి స్థితిలోకమునకే బటుందాస్తి పదమటి యోలేగ్రామంలో నుండు ఘాము ఉన్ను, పరాత్తిన్ని గొంగటి గొగ్గిప్పవగైరాలను నామకార్థముగా అన్యాక్రాంతం చేయు ప్రయత్నములు జరుగుచున్నవి. పటుంబపు మనేజిమెంటు నారప్ప చూచుకొనుచున్నాను. కనుక పెద్దన్న చేయు విక్రయములు చెల్లనేవని తెల్పరచైనది.

అనంతపురం 18-1-44 } బి. రంగనాథం, బి.ఏ. యల్.యల్.బి. వకీలు.

కావలెను

ఆంధ్రదేశమంతటా ఆర్గనైజర్లు కావలెను. కష్టపడి పనిచేయువారికి మంచి జీతము కమీషను యిచ్చబడును.

ఇంతవరకు పూర్తి చేయబడిన వ్యాపారం 3½ కోట్లకు మించినది.

వివరములకు:

పీపిల్సు ఇన్సూరెన్సు కంపెనీ, లిమి 30, మౌంట్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

ఎస్. ఎన్. దాస్లు, వి.ఎస్. మూర్తి, ఎఫ్.ఆర్.ఇ.ఎస్.(లండన్) పబ్లిక్ లిస్టు, జెనరల్ మేనేజరు. లోకల్ మేనేజరు.

మత్తే ఉపయోగించి మత్తెరియాను

కనుక్షన్ కలియని గ్యారంటీ మండు

40 సంవత్సరముల నుండి ప్రసిద్ధి గాంచినది ఒక్క మోతాదుకే గుర్తుగా.

శాంపిల్ ప్రైజ్ 0 20 40 మాత్రలు పెట్టె 1 80 పలు కెమిక్ జెనరల్ మద్రాస్ 2/7 అరుణా. స్టాక్ జ్ త్రివేణి ... పలు వారివీధి, త్రిప్లికేన్ ప్రజేంట్సు కావలెను

కాటన్ పూలు అసంఖ్యాకమైన ప్రయోజనాలు కలవు

గాయాలూ. బొబ్బలూ. వ్రణములూ మొదలైనవాటి తాలూకు పుండ్లు సెప్టిక్ కాకుండా వుండగలందులకు వాటిపై స్టెరిలైజు చేసిన కాటన్ పూలు మాత్రమే వేయాలి.

"సూర్యుడు" "సింహము" సూర్యుడులగల బటాన్ కాటన్ పూలు ఎల్లప్పుడూ ఇంట వుంచండి.

ఈ క్రిందివాటికి

- గాయాలకూ.
- పుళ్లకూ
- వాపులకు
- స్త్రీలముస్తాబుకూ,

వారి ఇతర అవసరాలకూ

- రకరకాలపట్టులకూ
- లోహము, గాజు, కొయ్యతో చేసిన వస్తువులు శుభ్రపరచుటకు

ఇంటా ఇతర గృహస్థులందరు పునరుపయోగించదగలదు నమ్మకమైన

బటాన్ సూర్యుడు మార్కు SUN BRAND స్వతంత్రం కాటన్ వూలు

తయారు చేసినవారు: బటాన్ మిల్సు, బొంబాయి 8

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య బ॥ నవమి 1944 సం॥ జనవరి 20 గురువారం

సూ॥ తె 6-1 విశా॥ రా॥ 11-49 వర్జ్యం రా॥ 3-56 ల 5-31 కు.

బ॥ ఏకాదశి జనవరి 21 శుక్రవారం

సూ॥ తె 7-28 అనూ॥ రా॥ 11-55 వర్జ్యం తె 5-30 ల 7-4 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ పుష్య బ॥ నవమి బుధవారము

కాంగ్రెసు - అల్పసంఖ్యాకులు

కాంగ్రెసు మంత్రివర్గములు పరిపాలించిన రాష్ట్రములలో అల్పసంఖ్యాకవర్గములకు, అందు ముఖ్యముగ మహమ్మదీయులకు 'ఘోరమగు' అన్యాయములు జరిగిన వనీ, వారి హక్కులు, బుద్ధిపూర్వముగ భగ్నపరుపబడె ననీ, ఆరోపించుట గత మూడు వత్సరములలో ముస్లింలీగు నాయకులకు మామూలైనది. ముస్లిముల కీరాష్ట్రములందు గల్గిన అన్యాయము లెవ్వియో చెలుపవలె నని కాంగ్రెసు నాయకులు ప్రశ్నించుచుండిరి. కాని, తమ ఆరోపణల తిరిగి తిరిగి ఏకరువు పెట్టుట తప్ప, ముస్లింలీగు నాయకులింతవర కెట్టి నిదర్శనములను గన్పరుపగలుగ లేదు. ముస్లింలీగు నాయకు లంతటితో నాగక మంత్రివర్గముల చర్యలయందు తాము జోక్యము గల్గించుకొన మని గవర్నరులు కాంగ్రెసు నాయకులకు వాగ్దానము లొనర్చిరనియు, అందుచే "అల్పసంఖ్యాకులకు అన్యాయములు జరుగుచున్నను గవర్నరులు తమ ప్రత్యేకాధికారముల నుపయోగించి అల్పసంఖ్యాకవర్గపు హక్కుల సంరక్షించుటకు ప్రయత్నింపలేద"నియు గూడ ఆరోపించుచున్నారు.

భారతదేశమును విభజించి పాకిస్థాన్‌ను ప్రతిష్ఠింపవలె నని గోరు ముస్లింలీగునాయకులు, నిజానిజములు గనునింపకయే యిట్టి ఆరోపణల గావించుటయం దాశ్చర్యము లేదు. హిందువు లధికసంఖ్యాకులుగనున్న రాజ్యాంగమున, మహమ్మదీయులు మొదలగు అల్పసంఖ్యాకులకు న్యాయము లభింపదని చెప్పిన నేదప్ప, పాకిస్థాన్ గోరుటకు గాని, భారత రాజ్యాంగమున ప్రత్యేక రక్షణలను గోరుటకు గాని వీలు లేదు. కనుక కాంగ్రెసుపై నిట్టి యారోపణలగావించుట ముస్లింలీగు నాయకుల కవసరము. ఈ యారోపణలన్నియు నిరాధారమైనవనియు, కాంగ్రెసు రాష్ట్రములలో తమకు గాని, ఇతర అల్పసంఖ్యాకవర్గములకుగాని ఏ విధమగు అన్యాయములును జరుగలేదనియు, అఖిలభారత క్రైస్తవ మహాసభా నాయకు డగు నం॥ మహారాజ్ సింగ్‌గారు ఇదివరకే ఖండించియుండిరి. ఇతర రాష్ట్రముల గురించి తమకు తెలియకపోయినను,—చెన్న రాష్ట్రమున మాత్రము కాంగ్రెసు మంత్రివర్గము తమ కెట్టి అపచారము నొనర్చలేదని చెన్న రాష్ట్రము నందలి మహమ్మదీయ ప్రముఖులు గూడ పల్వురు బహిరంగముగ అంగీకరించియుండిరి. అయినను, ముస్లింలీగు నాయకులు తమ ప్రచారమును యథాపూర్వముగనే నిరంతరాయముగ సాగించుచునే యున్నారు.

ఈ ప్రచారమును ఖండించుటకు అధికారవర్గము మాత్ర మెట్టిప్రయత్నముల గావించకుండుట విచిత్రము.

ఈయారోపణలు, నిజమగునో, ఆ యప్రతిష్ఠ కాంగ్రెసునకు మాత్రమేగాదు. అల్పసంఖ్యాకుల రక్షణ, గవర్నరుల యొక్కయు, తద్వారా బ్రిటిషు ప్రభుత్వముయొక్కయు ప్రత్యేకాధికారములుగ రాజ్యాంగశాసనమున నిర్ణయింపబడెను. శాసనము మారిననే దప్ప గవర్నరులుగాని, బ్రిటిషు ప్రభుత్వముగాని ఆబాధ్యతను వదలుకొనజాలరు. అట్టివో, మంత్రివర్గ చర్యల కడ్డుచెప్పవని గవర్నరులు కాంగ్రెసునకు వాగ్దానమొనర్చిరనియు, దానివలన, మంత్రివర్గము అల్పసంఖ్యాకులకుఅన్యాయమొనర్చుచున్న దని తెలిసియు గూడ గవర్నరులు మౌనము వహించి యూరకొనిరనియు ఆరోపించుట, బ్రిటిషుప్రభుత్వమునకును, గవర్నరులకును గూడ కళంకము. అందుచే ఈ విషయమై నిజానిజముల వెల్లడించుచు గవర్నరులు వెంటనే ప్రకటన గావించి యుండవలసినది. అయినను వారట్టి ప్రకటన నింతవరకు గావింపకుండుట విచిత్రముగ గనుపింపక మానదు.

ఇట్టి స్థితిలో, కాంగ్రెసు మంత్రుల హయామునందును, అనంతరము కొంత కాలమును గూడ చెన్న రాష్ట్రమున గవర్నరుగనున్న ఎర్‌స్కిన్ ప్రభువు మొన్న లండనులో ఈ స్టు ఇండియా ఎసోసియేషనునందు ప్రసంగించుచు ముస్లింలీగు గావించిన ఆరోపణలు పూర్తిగ నిరాధారమైన వని ఖండించియుండుట ముదావహము. ఈ విషయమై ముస్లింలీగు గావించుచున్న ఆధారరహితమగు "పుక్కిటి పురాణముల" నింతకాల మెందుకు వ్యాపింప నిచ్చిరో దురూహ్యముగనున్న దని ఎర్‌స్కిన్ ప్రభువు ఆశ్చర్యమును ప్రకటించెను. ఎర్‌స్కిను ప్రభువు చెప్పినట్లు మహమ్మదీయ ప్రజాబాహుళ్యము నందు కొంద రిటీవల పాకిస్థాను విధానమునకు సుముఖులగుటకు, ముస్లింలీగు నాయకులు గావించుచున్న ఈయసత్యప్రచారమే కారణమనుటకు సందియము లేదు. కనుకనే డీ॥ దేశమున వ్యాపించియున్న విభజన వాదనకు, -నిజమును వెల్లడింపకుండ ఉపేక్షించి యూరకొనిన బ్రిటిషుప్రభుత్వము తన బాధ్యతను కాదనలేదు. భారతదేశ విభజన అన్ని పక్షములవారికిని అరిష్టదాయక మని ఎర్‌స్కిన్ ప్రభువే గాక, ఎమెరీ మంత్రి గూడ అంగీకరించుచునే యున్నాడు. కాని ఒక వైపున హిందూ మహమ్మదీయ అపోహల ప్రబలచేయు ప్రచారము నివిధముగ నుపేక్షించి ప్రోత్సహించుచున్నంతవరకు, అపుడపు డిట్టి ప్రకటనల గావించుటవలన ప్రయోజన మేమి! దీనినిబట్టి హిందూమహమ్మదీయ విభేదముల తొలగించు టవసర మని బ్రిటిషు ప్రభుత్వ మిపుడు తలంచుట లేదని భావించుట తప్పా!

వ్యవసాయరాబడిపన్ను

మదరాసు ప్రభుత్వాన్ని సంప్రదించలేదు

మదరాసు, జనవరి 19:—

ఇండియా ప్రభుత్వంవారు వ్యవసాయపు రాబడులపై పన్ను విధింపదలచుట గూర్చి మదరాసు ప్రభుత్వంతో సంప్రదించలేదని అధికారికత్యా తెలియుచున్నది. పంజాబు తప్ప అన్నిరాష్ట్ర ప్రభుత్వములు యిందు కంగీకరించినవని ఢిల్లీనుండి వచ్చిన వార్త యిటవలి అధికారులు ధృవపరుచలేదు.

రష్యాయుద్ధం:

నావోసాకోలింకీ ముట్టడి

ఒడెస్సా రైలుమార్గము కోసం జర్మనుల విశ్వప్రయత్నం

మాస్కో, జనవరి 18:—

ప్రిపెటునదీతీరములోని పరిసరాల ప్రాంతాలలో జర్మను సేనలు విపరీతపు దాటి జనుకకు పయనమగా పారిపోవుచున్నారు. కాలింకోవిచీనుంచి బాయవ్యంగా రష్యను సేనలు ముందుకు పోవుచున్నవి. ఉత్తరమున జొబ్రూస్కు-పరకు పోయేటటువంటి రైలుమార్గమును చేరుటకై రష్యనులు పురోగమించుచున్నారు. పైటురస్యారంగంలో చాలా ముఖ్యమైన రైలుస్టేషను అగు నావోసాకోలింకీని రష్యను సేనలు ముట్టడించుటకు రెండువైపులనుంచి ముందుకుపోవుచున్నవి. నావోసాకోలింకీ త్వరలోనే పూర్తిగా ముట్టడింపబడును.

జర్మనులు ఎక్కువ పట్టుదలగా పోరాడుచున్నారు దక్షిణ రష్యాలోనే—అచట 5 లక్షల జర్మనుసేన వాన్‌మాన్‌స్టేను నాయకత్వమున చెల్లాచెదరుగా ఉన్నది. ఒడెస్సానుంచి వార్సాకు పోవు రైలుమార్గమును ఎంతెక్కువమైనాసరే ఎంతనష్టమైనాసరే రష్యనుల వశంకాకుండా కాపాడవలసినదని వాన్‌మాన్‌స్టీనుకు హిట్లరు ఉత్తరువుచేసియుండెను. 6 దినములనుండియు వినిట్సాకు తూర్పుగా జర్మను టాంకుదళములు ప్రహ్మాండమైన యుద్ధము చేయుచున్నవి. చాలా జర్మనుసేనను నష్టపడి రష్యను పురోగమనమును నిరోధింపగల్గెను. ఇయాన వద్ద జర్మనుసేన చాలా దూపుమాపబడుచున్నది. రష్యనుసేనలు ముందుకు చొచ్చుకొనిపోవుచు పశ్చిమంగా పోవుచునే యున్నవి. వానిట్సావద్దనే గత క్రిస్మసు సెలవుల నాటినుండియు ఇంతవరకు జరిగిన పోరాటంలో లక్షమంది జర్మనులు హతులైరి. గత 6 దినములలోను 30 వేల మంది కుతిహార జర్మను సైనికులు లెక్కతేలిరి. ఒడెస్సా రైలుమార్గమును పట్టుకొనుటకు రష్యనులు పట్టు వీడక పోరాడుచునే యున్నారు. మైలా మొదలుకొని నికోపోలు వరకు రష్యనుసేన ఏకముఖంగా పోరాడుతు జర్మనులను వెనుకకు త్రోసివేయుచున్నవి.

షెపెటోవ్కాకు వాయవ్యంగా 13 మైళ్ల దూరంలోఉన్న ప్లాపూటా రష్యనుల వశమైనది. దీనిని పట్టుకొనుటవల్ల షెపెటోవ్కానుండి పోలెండుకుపోయే రైలుమార్గము జర్మనులకు ఇక ఉపయోగపడదు. ఆ రైలుమార్గముమీదుగా దక్షిణరష్యాలోని జర్మనుసేన వెనుకకు పారిపోజాలదు. వెనుకకు పారిపోవుటకు వారికిక ఒడెస్సా-లోవ్ రైలుమార్గ మొక్కటే మిగిలియున్నది.

రోవ్నోకు 13 మైళ్లలో రష్యనుసేన

పోలెండులోనున్న రోవ్నోను పట్టుకొనుటకు రష్యనుసేన ముందుకు పోవుచున్నది. రోవ్నోకు 13 మైళ్ల దూరంలో ఇప్పుడు రష్యనసేన చేరియున్నది. హారినుఅనే నదియొక్క తూర్పు తీరమునకు రష్యనులు చేరిరి. ఈ నది రోవ్నో నగరమునకు యెగువగా ఉన్నది.

లెనిన్గ్రాడు రంగంలో కొత్త రష్యను విజృంభణ

లెనిన్గ్రాడు రంగములో సుమారొక సంవత్సరమునుండియు రష్యనులు విజృంభించియుండలేదు. నేటికి తిరిగి ఆ రంగంలో యుద్ధ సంరంభమును రష్యనులుఆరంభించిరి. ఇల్మెను సరస్సుకు ఉత్తరంగా ఉన్న ఓరాపయిన్బాము అను ప్రాంతములో రష్యనులు దండయాత్ర ప్రారంభించినట్లుగా శనివారం నాడు జర్మను ప్రభుత్వ ప్రకటనలో పల్లడింపబడెను. ఓరోన్బాము అను పట్టణము రష్యను పరిపాలించిన జారునక్రవగ్గులకు వేసంగి మకాముగా ఉంటూ ఉండేది. అది ఫిన్లండు సముద్ర తీరమున పెద్దకోటలుగల పట్టణము. క్రోన్‌స్టాట్ దీనికి దక్షిణంగా ఉంది.

నోవోగ్రాదుకు ఉత్తరంగా పోలోత్కా పురంగములో కూడా రష్యనుసేనలు విజృంభింపసాగినవి. సాంజువానువద్ద జర్మను దుర్గశ్రేణులను రష్యనులు భేదించి ముందుకు చొచ్చుకొని పోయిరి. నావోగ్రాదు పట్టణం ఇల్మెను సరస్సుకు ఉత్తరంగాను, లెనిన్గ్రాదుకు 100 మైళ్ల దక్షిణంగాను ఉన్నది. ఇల్మెను సరస్సుకు 16 మైళ్ల ఉత్తరంగా ఉన్న హోలోత్కా-పునదిని రష్యనుసేనలు బాటెనని జర్మనులు గత రాత్రి ప్రకటించిరి.

సోకోలింకీని రష్యనులు సమీపించిరి

సోకోలింకీపట్టణమునకు 8 మైళ్ల దూరంలోనిది రష్యనుసేనలు చేరెను. మాస్కోకు-కీగా వైపుగా వెళ్లేరైలుమార్గమును మాస్కోనుండి రష్యాలోని దక్షిణభాగమునకుపోయే రైలుమార్గమును కలిసే రైల్వే జంక్షను ఇది.

రావిడోనదిని మిత్రసేన దాటింది

వాల్యోరిని ఫ్రెంచిసేనలు ఆక్రమించెను

ఆల్జీర్సు, జనవరి 18:—

కాసినోకు చేరుటకు ముందు రావిడో అను నదిని దాటవలెను. ఆ నదిని దాటిన పిమ్మట జర్మనులు పీఠకాలములో పనికొను చేయుటకు స్థిరస్థానంగా నిర్మించుకొన్న గస్టావ్ దుర్గశ్రేణికలదు. అమెరికనుపదంతము పైన్యంతాలూసు కొందరు వేసుచూనిపట్టిడి పైనికులు ఆ నదినిదాటి 300 గజములు ముందుకు పోయిరి. అచటగస్టావు దుర్గశ్రేణివద్ద జర్మనులతో యీ అమెరికను పైనికులకు సంఘర్షణ జరిగెను. అనుట జర్మను లేర్పరచుకొన్న రక్షణస్థానముల గూర్చిన వివరములను తెలిసికొని మిత్రపైనికులు లిగిగి నదినిదాటి వెనుకప వచ్చిరి.

ఫ్రెంచి పైనికులు నిన్న పాక్‌యాలియా అనే గ్రామాన్ని పట్టుకొని ఇంకా ముందుకు పోయిరి. కాసినోకు ఎనుపగా యీరాన్యంగా 4 మైళ్ల దూరంలో సాన్‌యాలియాకలదు. ఆక్వాపోండాటానుంచికూడా 4 మైళ్లదూరంలోనే ఉంది. సాన్‌యాలియానుంచి ఫ్రెంచి సేనలు యింకా ముందుకుపోయి రావిడోనదీ తీరమునకు చేరినవి. వాల్యోరీ అనే కొండపల్లెను ఆక్రమించెను. ఇది సాన్‌యాలియాకు 2 మైళ్ల యీశాన్యంగా ఉంది.

బ్రిటిష్ అష్టమ సైన్యం గల 15 దినములనుండియు విశేష సంగరం లేకుండానే ఉన్నది. కాని నేడు సుమారు 1,000 గజముల దూరం విస్తరించిన రణరంగంలో విజృంభించింది. ఆర్లీస్ నది వైపుకు ముందంజ వేయుచున్నది.

జర్మను బాంబరులనుండి ఐర్లండులో దిగిన ఆకాశయోధులు

లండను, జనవరి 18:—

గత డిశంబరు మధ్యకాలంలో ఒక జర్మను బాంబరునుండి ఇద్దరు ఐర్లాండులో ఆకాశ ఛత్రయోధులు దింపబడిన సంగతి గూర్చి ఉత్తర దక్షిణ ఐర్లాండు అధికారులెవరూ యింతవరకు సమాధానం తెలుపనన్నారు. ఈ సంగతిగూర్చి పార్లమెంటులో అల్‌స్టరు ప్రతినిధియగు లెవరండు డా॥ జే. లిటిల్‌గారు కామన్సు సభలో ప్రశ్న అడగదలచియున్నారు.

ఈ వార్త దక్షిణ ఐర్లాండులో ప్రజలందరికి కొన్ని వారాలుగా తెలిసినప్పటికి ఆ కథను బయట పంపరాదని పత్రికా విలేఖరులకు హెచ్చరిక చేయబడెను.

ఈ విధముగా జర్మను బాంబరునుండి దింపబడిన ఆకాశయోధుల పేర్లు జాన్ ఓరిల్, రిచ్చర్డు కెన్నీ అనియిద్దరు తెలియవచ్చెను. వీరిద్దరు దక్షిణ ఐర్లాండు వాసులు. ఓరిల్ అనువతడు బర్లినునుండి అమెరికాకు రేడియో సంభాషణలు నొసగుచుండెను. రిచ్చర్డు కెన్నీకూడా డా॥ గెబ్బెలు ప్రచార కార్యములో తోడ్పడుచుండెను. ఈ ఉభయులవద్ద వైర్లెస్ వార్తలు పంపే యంత్రాలు, 1000 పౌనులు వుండెను. వారిని సివిక్ గార్డులు పట్టుకొన్నారు. ప్రభుత్వానికి వారిని ఏమిచేయుటకును దోచలేదు. తుదకు వారు ఉత్తర ఐర్లాండుకు అప్పించుకొని పోయిరనికూడా ఒకకథ వ్యాపించియున్నదని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు.

కట్టెల రేషనింగు

ఐదారువారాలలోగా అమలుజరుగును

మదరాసు, జనవరి 19:—

మదరాసు మేయరు, టి. ఆర్. కోదండరామ మపల్యారు, ఎం. దామోదరనాయుడు గార్లు నేడు గవర్నరుగారిని లోటులో దర్శించి, త్వరలో కట్టెల రేషనింగు మదరాసులో అమలు జరుపాలని, అంతవరకు అందరికి సక్రమముగ పరిపోవునట్లు ఏదయిన యేర్పాటులు చేయగలని కోరిరి.

పప్పులు నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున వాటిధరలు తగ్గించే యేర్పాటులు చేయగలనియు, కిరసనాయిలు కోటా ఎక్కువ చేయగలనియు కోరిరి.

గవర్నరుగారు విన్నపమును శ్రద్ధగ విని, కట్టెల రేషనింగు ఐదారువారములలో అమలుజరుగ గలదనియు, ఇలోగా కూపనుల ద్వారా అందరికి అందే యేర్పాటుచేయ ప్రయత్నింతుమని చెప్పినదనియు తెలియుచున్నది.

పప్పులు కాయధాన్యములు ఉత్తరహిందూస్థానమునుండి తెప్పించుచున్నారనియు, వాటిధరలు కూడ తగ్గించే యేర్పాటుచేతు మనియు, బంగాళదుంప మిరపకాయలు యీరాష్ట్రమునందు పంటల సమృద్ధిని, తీయనున్నట్లు కంట్రోలు యేర్పాటుచేసి సక్రమయి సరిగమనుచునట్లు చేతుమనియు వాగ్దాన మొసగినట్లు తెలియుచున్నది.

ప్రభుత్వానికి కాంగ్రెసుకు రాజీ పద్ధతి

మాంచెస్టరు గార్డియను హితబోధ

మాంచెస్టరు, జనవరి 19:—

ఇండియాలోని రాజకీయ వివాదములు పరిష్కార మగుటకు కేవలము సంబంధపక్షములను కల్పించుటకు ప్రయత్నింపవలసినదిగా వేలుప్రభువు ఒడిశల సూచించెను. ఆ సూచనమేమయినదో మాంచెస్టరు గార్డియను పత్రిక యిలా వ్రాసింది.

కాంగ్రెసువారు తమ ప్రతిష్ఠకు భంగము కలుగకూడదంటారు. గవర్నమెంటువారు తమ ప్రతిష్ఠకు భంగం కలుగకూడదంటారు. యెవరి ప్రతిష్ఠకోసం వారు పెట్టుగా ఉంటే ఒకరికింకొకరు లొంగడం గాని ఒకరినింకొకరు లొంగదీయడంగాని అసంభవం. అట్టి పరిస్థితులలో ఉభయులు సమానాన్నే ప్రాయమునకు వచ్చి రేసీధలింపవలసియుంటారు.

ఇటీవల అఖిలభారత మిలవాదసభవారు ఒక విషయం సూచించినారు. 1942 ఆగస్టు తీర్మానమును అమలులోలేని చచ్చిపోయిన తీర్మానముగా పరిగణింపవలసినదన్నారు. ఆ మాటయొక్క పర్యవసాన మేమనగా, కాంగ్రెసువాళ్లకులను జైళ్లలో నుంచి విడిచిపెట్టవలె ననియు, వారు బయటకు వచ్చిన పిమ్మట, యుద్ధకార్యాలకు వారు నిరోధింపరాదనియు, దేశములోని ప్రజల కష్టములను గట్టెక్కించుటకు తోడ్పడవలె ననియు స్ఫురిస్తాంది.

గవర్నమెంటువారికి మిలవాదసభవారు సూచించిన అభిప్రాయ నిర్ణయము తెలుసు - కాబట్టి కాంగ్రెసు నాయకులు వారి శక్తికొలది చేసిన సహాయమును మాత్రము గవర్నమెంటు స్వీకరిస్తూ ఉండాలి. ఏ కాంగ్రెసు వాదులైనా తమంతతాము స్వతంత్రించి ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తే అందుకై కాంగ్రెసుసభను గవర్నమెంటువారు నిందింపరాదు.

ఈ విధంగా ఉభయపక్షములున్నూ సమాధానపడుటకు అవకాశముండేయెడల గాంధీజీని కలిసికొని మాట్లాడుటకు రాజగోపాలాచారిగారికి అనుమతి నొసగవలెను. గాంధీజీకూడా తనసహచర కాంగ్రెసునాయకులతో సంప్రతించుటకు అవకాశము నొసంగవలెను.

1942 ఆగస్టు తీర్మానం మూలపడిపోయినట్లుగా కాంగ్రెసునాయకులు అంగీకరిస్తే కాంగ్రెసునాయకులు విడుదల అయితే, దేశములోని ఆర్థికదురవస్థను తొలగించుటకు కాంగ్రెసునాయకులు తోడ్పడి పనిచేస్తే దేశమునకు సంబంధించిన రాజకీయవ్యవహారసమస్యలను వారు శ్రద్ధగా పరిశీలించడం సంభవించగలదు.

కాబట్టి వైసెలుప్రభువు రాబోవు అసెంబ్లీ సమావేశంలో తాను సూచించిన విషయమును విస్తరించి వ్యవహార రూపంలోకి తీసికొనివస్తే వేసెలుప్రభువుకు మన మందరమూ కృతజ్ఞతాబద్ధులు మనుదుము.

నాట్యకళా పరిషత్తు

నటీనటులకు హెచ్చరిక

1941 డిశంబరులో మదరాసులో జరిగిన 11 వ ఆంధ్రనాటక కళాపరిషత్సభా విషయ నిర్ణయ సభలో నిర్ణయించబడిన ప్రకారం నటకులున్ను, కళాభిమానులున్ను, యీ 1944 సంవత్సరమునకు రు 1-0-0 సభ్యత్వపు చందా "కార్యదర్శి ఆంధ్రనాటక కళాపరిషత్తు బందరు" పంపించి సభ్యత్వార్హతను పొందవలసినదిగా కోరుచున్నాను.

ఆంధ్రా అమెచూరు నాట్యకళాసభ వాయిదా

అనివార్యమైన కారణములవల్ల భీమవరంలో జరుపదలచిన శ్రీ ఆంధ్ర అమెచ్యూరు నాట్యకళా మహాసభ ప్రస్తుతం నిలుపుదల చేయబడినది.

పసల సూర్యచంద్రరావు,
ఆహ్వానసంఘాధ్యక్షులు.
శ్రీ ఆంధ్ర ఎమెచూరు నాట్యకళా, భీమవరం.

కీ॥ శే॥ ములుకుట్ల లక్ష్మీనారాయణ గారు

నుంటూరు జిల్లా భాగవత శిష్య సమూహానికి చాలకాలం కావ్యదన్ని, నిరహంకార ప్రవాత, అభినవప్రజ్ఞాపూర్ణ అని పేరొక్కిన సంతత ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రి గారు ఈ 17 ఉదయాన చీరాలలో లేమ స్వర్గస్థులయిరి. (స్వ. వి)

కరవుపనులు కంద్ర ప్రభుత్వం వారి కంట్రోలులో నున్నందున వనకు పాలకవారి కోటా తగ్గించినదనియు, తా మీ మీ ఆ విషయమున తోడ్పాటు కలిగించుకోలేమనియు తెల్పిరి.

పూండి కిరణ్యాయసం వద్ద కాన్సిలరుల పేర్లన్ని చేర్చించాలను కార్యాధికారి తీర్మానం గురించి మాడా మేయరు గవర్నరు కిరిగించిరి.

చేకూరితం ఫ్యాక్టరీలు

ఆంధ్రదేశంలో స్థాపన

బెజవాడ, జనవరి 18:—

చేతితో కాగితం తయారుచేయుటకు పరికరాలు విజయనగరం శ్రీకాకుళములందు కొత్తగా నెలకొల్పబడును. విజయనగరంలో యీ పరిశ్రమ ప్రారంభోత్సవమును యీ నెల 27 వ తేదీ సూర్యారావుసంఘముల డిస్ట్రిక్టు ప్రెయస్. సత్యనాథన్ ఐ. సి. యస్. గారు జరుపుతారు. ఆ ప్రాంతాలలో పెద్ద కొండగట్టి, కాగితంగుజ్జు తయారు చేయుటకై ఉపయోగపడునని తెలుస్తున్న ఆ. సూర్యారావుసంఘ జాయింటు డిజస్ట్రిక్టు యివనఉద్యోగులు శ్రీ వెంకాటేగారు యీ పనినిమిత్తమై శ్రీకాకుళం విజయనగరం మున్నగు స్థలాలను యిటీవల దర్శించారు.

పెనుకొండలో బియ్యము ఇబ్బంది

పెనుకొండ, జనవరి 17:

ఈ యూరికి "చిదంబరం బియ్యము" 600 మూటలు వచ్చి సుమారు 20 దినములైనవి. ఈ బియ్యమును అనంతపురంజిల్లా "హోల్‌సేల్ స్టోర్సు" వారు యనుటికొట్టులో యుంచినారు. పరకు పంపకానికి తగిన సిబ్బంది యిక్కడ లేరు. ఇక్కడియుండు కో-ఆపరేటివ్ స్టోర్సువారు హోల్‌సేల్ స్టోర్సువారి అనుమతి పొంది బ్యాంకులో పైకము చెల్లించి, బస్తాలు పుచ్చుకొని అనుమతిపొంది విక్రయించవలసి యున్నది. జిల్లా కలెక్టరుగారికి ఈ దుస్థితి వారమునకు సరిగా యుత్తర్వు రాకపోవుటచేత సుమారు 15 దినములుగా బియ్యము విక్రయం జరుగలేదు. పండుగనాటికైనా ప్రజలకు బియ్యం అందలేదు.

ఈ దినము 50 మూటలు బియ్యము తీసుకొన వచ్చునని ఇచటి స్టోర్సుకు వుత్తర్వు వచ్చెను. కాని అమ్ముటకు జిల్లాకలెక్టరు గారినుండి యుత్తర్వు రాలేదు. డి.సి.టి.ఓ. తహశీల్దారుగారు గ్రామంలో వున్నందున, వారి అనుమతిని పొంది, రేషనింగ్ చీట్లలో కనబరచినదానిలో సగము మొత్తము ఇవ్వ కలిగిరి.

నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు

హైద్రాబాద్, జనవరి 16:

మొన్న సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్వర్యాన 'సంక్రాంతి సమావేశం' ఏర్పాటైంది. దాసు త్రివిక్రమరావుగారు అధ్యక్షత వహించారు. పరిషత్తు కార్యదర్శి బియరు వెంకట శేషయ్యగారు ఎనిమిది మాసాలక్రితం పరిషత్తు ఏర్పాటయింది మొదలు నేటివరకు చేసినపనులను వివరించిరి. పరిషత్తు ఉద్దేశ్యములను సభికులకెరుకపరచిరి.

శ్రీ నూకల సత్యనారాయణ, శ్రీ నరసింహాచార్యులవారి ప్రార్థనానంతరం శ్రీ బి. విశ్వనాథంగారు స్త్రీల వాఙ్మయమును గురించి ఉపన్యసించిరి.

పరిషత్ ఉపాధ్యక్షులు యిక్కపట్నం రామానుజాచార్యులుగారు ఆర్థిక సహాయంకొరకు విజ్ఞప్తిచేసినారు.

కీ॥ శే॥ కృష్ణరావు భాంస్లేగారు

మదరాసు, జనవరి 19:—

